# "యముళ్లొస్తున్నారు"

—చిలువూరి ఝాన్సీ లక్ష్మి

ఆనాటి తన కర్తవ్యం ముగించుకుని వృద్ధ సూర్యుడు మెలమెల్లగా నీలి మబ్బుల్లోకి దాక్కుంటున్నాడు. పగలంతా రెక్కలు విరిగేలా ఎగిరి ఎగిరి అందులోనే జయించినట్లు— అరుస్తూ గుంపులు గుంపులుగా గూళ్ళు చేరుకుంటున్నాయి పక్షులు.

సంధ్య వెలుగులు కెరటాలపై బడి ఆ మెరుపు తళుకుల్లో సరసాలాడుకుంటున్నాయి. నెమ్మదిగా నిండు చూలాలు పారాడినట్లు కృష్ణానది చిన్న చిన్న అలలతో విశాలంగా ప్రశాంతంగా ప్రవహిస్తోంది.

వేసవికాలం అవడంవల్ల అప్పుడప్పుడే వాతావరణం చల్లబడుతోంది జట్లు జట్లుగా జంటలు చెట్టాపట్టాలేసుకుని నదివడ్డుకి షికారొస్తున్నారు. చాకలివాళ్ళు ముళ్లకంచెలమీద ఇసుక తిన్నెలమీదా ఆరవేసిన బట్టల్ని తీసి సావకాశంగా మూటలు బిగుస్తున్నారు.

చేపల వేట ముగించి పడవల తెరచాపల్ని దించుతున్నారు జాలర్లు. కొంతమంది నది వడ్డువెంబడి చిన్న చిన్న పడవల్ని మోకులు కట్టి పాటలు పాడుకుంటూ లాక్కొస్తున్నారు.

దరిదాపు యాభై ఏళ్ళు పైబడ్డాయి భద్రయ్యకు. తలకొక రుమాలు చుట్టి ఒక గోచి పెట్టుకున్నాడు చెవులకు వేలాడే కమ్మలు. నల్లని కాయశరీరం. తలపాగా, గోచిగుడ్డా చెవుల కమ్మలు తప్ప వంటిమీద ఏ దుస్తులూ లేవు. ఎనిమిదేళ్ళ కొడుకు. వాడు కూడా చింపిరి తలతో చీమిడి కారుతున్న ముక్కు, గోచి గుడ్డ...తండ్రికి పడవ మోకు లాగటంలో సాయం చేస్తున్నాడు.

"ఊ! బేగి లాగరా ఎధవకానా" కొడుకుని విసుక్కున్నాడు భద్రయ్య పగలంతా కష్టం చేసి చేసి అలసిపోయి ఉన్నాడు అంత అలసిపోయేలా కష్టం చేసినా ఇంటిల్లపాదికీ కడుపు నిండా గంజినీళ్ళయినా దొరకవు.

"చేతులు నొప్పులెడుతున్నాయయ్యా!"

"తింటానికి నోరు నొప్పెట్టదే ఎదవా లాగు ముందు. ఈ కుసింత దూరమే గందా" అంటూ గదిమాడు భద్రయ్య.

"అయ్యా! నీకు తెలవదయ్యా! సేతులూ కాళ్ళు శానా నెప్పులెడుతున్నయి. ఇంగ ఈడ్నే ఉండిపోదామయ్యా!"

"ఛ ఎందిరా నీ సొద, ఇంగ అమడ దూరం నడవడానికి యాండీ నిక్కుతుండావు. లేకపోతే మీ బాబెవడు డాడు ఈ శాకిరీ సెయ్యటానికి..."

"ఉ! ఊ! ఏశే? ఆ పసికందు గొట్టుకుని అలా దులిపేత్తుండావు ఇహాట్టిక్కడే ఉండి పోవాలేటి?" అంది గుడిసెలోనుంచి చంటి పిల్లాన్నెత్తుకొని బయటకొస్తూ అప్పలమ్మ

"ఛ, నోరుమూసేసుకో వాగమాకు వసపిట్టలా. మరీ భయం లేనేలేదు గుండికి. రెండుకోసుల దూరమే గందా ఇలా మొండికేత్తున్నాడు గుంటడు. లోనికెల్లు ఇక" విసురుగా మోకుతాటిని లాగుతూ అన్నాడు భాద్య్రి

"ఇదిగో నిన్నే ఏవయ్యో నీకే. ఆ తాటిమానికి కట్టేయ రాదా పడవనీ యాల్లికి." అంది అప్పలమ్మ చేసేది లేక పడవను లాగే ఓపిక కూడా లేక మానుకి కట్టేసి వచ్చి పడవ గుడిసెలో కూలబడ్డాడు భద్రయ్య

రెండు కావిళ్ళ నిండా చేపలు ఇంకా కొన్ని ప్రాణాలతో ఉన్నాయి పైకీ క్రిందకూ ఎగురు బాపిల్లి మొగ్గలు వేస్తున్నాయి. ఆ చేపలలో చటాపు కేరింతలాడుతున్నాడు. అప్పలమ్మ డబ్బాలో ఉన్న కాసిని నూకలు గాలించి కుండలో పోసి పొయ్యిమీద పెడితే

'మాపటికేం కూరో సెపుటా?'

"కావిట్లోంచి నాలుగు రొయ్యలు తీసి పులుసెట్టు" అన్నాడు చుట్టనోట్లో పెట్టుకుంటూ.

"ఉ ఊ! నీకే మాటలు సెప్పేశావు పులుసు నో ఉప్పుకారం గట్రా ఏటీ లేకుండా నా బొందపెం పులుసెట్టేదీ?" భద్రయ్యకు నెత్తిమీద పిడుగు పడ్డట్ట యింది. ఏరోజు కారోజు చేపలమ్మి గాని గడవదు. [illegible] శానో గాని నాకర్మ కొద్దీ కుసినే సెపలడ్డాయి శీ. శీ బాధగా అనుకున్నాడు భద్రయ్య

[తరువాయి 16 [illegible]

అన్ని [illegible]
స్టేషనరీ [illegible]

ఈ క్రింది వారి [illegible] ప్రశ్నించండి

ఉదయా ప్రింటర్స్

[illegible] బజార్,

హైద్రాబాదు.

[రెవ పుట నుండి]

ఇక తప్పదన్నట్టు కావిడి బుజానేసుకుని మార్కెట్ కి బయలు దేరాడు. రోజల్లా ఆ ఎర్ర ఎండలో అష్టకష్టాలూ పడి అంతగా చేపల్ని పడితే ఆ గిరికి వాటి నమ్మగా వచ్చే ఫలం సగానికిసగమైనా కష్టంలో దక్కదు.

భద్రయ్య ఇంటికెళ్ళే సరికి చంటి పిల్లలతం(పి) కాళ్ళను చుట్టాడు. రోజూ అదోక అలవాటు. చేపలమ్మగా వచ్చిన డబ్బుల్లో ఓ బేడ ఖర్చుపెట్టి ఏమైనా కొని తెస్తాడు చంటాడికి. —ఈ వేళ ఇద్దరు పిల్లలూ బిలబిల మంటూ దగ్గర కొచ్చేసరికి భద్రయ్య మనసు బాధతో మూల్గింది.

"ఈ రోజు పప్పులు పట్టుకు రానేదమ్మలూ" అంటూ దగ్గరకు తీసుకుని చెరో బిస్కెట్ ఇచ్చి, "ఇందా బేగి పులుసెట్టు ఆకలి మండిపోతన్నాది" అన్నాడు అప్పలమ్మ చేతికి పొట్లాలిస్తూ.

"నాకు మల్లె పూలు(టా లేదా?" అంది అప్పలమ్మ తన కోక కొప్పుని సరిజేసుకుంటూ

"ఉ ఊ! ఇయ్యాల ఓ పావలా డబ్బులే రానేదు కడుపేం నిండుతాదో నేదో మరి..."

"ఏటి ఇయ్యాలన్ని సేపలే పట్టుకొచ్చావ్?"

"నన్నేటి సెయ్యమంటావ్. నాగా కారమట్టా ఉండాదియ్యాల" అంటూ పెద్దకొడుకు మీదకు పోనిచ్చాడు అలోచనల్ని.

"ఓహో! ఏటిభద్దయ్ మావా సాలా కట్టంగా పైకి లాగుతుండావ్ వలని. ఇయ్యాల చాలా కట్టపడ్డట్టుండాశే సేపలొచ్చిండాయిలే బాగా" అన్నాడు భద్రయ్య పడవ ప్రక్కనే పడవలోంచి ఎంకయ్య.

"ఆ! ఏంది ఎంకయ్ మావా తేలేనట్టడుగుతావ్? ఇన్ని సేపలడ్డా మార్కెట్టుకోతే రూపాయన్నా సేతికిరాదు. ఎంత కట్టపడ్డా కడుపు నిండదు ఏటో" అన్నాడు వలలోని చేపలు కావిట్లోకి వేస్తూ.

"మీ వాడి అసూకీ ఏటన్నా తెలిసిందా, మావా" అన్నాడు తెడ్డుని తోస్తూ.

"నేడు మావా ఏటి తెలవనేదు. ఇంకాడి ఆశ నేదు మాకు. ఆడికోసం అన్ని పయత్నాలూ సేశాము. కాని లాబం లేక పోనాది. సెట్టంత కొడుకుని కల్ల సూసే పాప్తం నేదు మాకు. పాపిష్టి కల్లు మావి" అంటూ నీట్లోకి వల విసురుతూ నిట్టూర్చాడు భద్రయ్య.

"ప్చ్! పాపం! ఈవాటకి ఆడుంటెని కెంత ఆసరాగా ఉంటేవాడో..."

"ఆ! పోనిండూ ఇంకాటి ఊసెత్తయాకు అంతేదో అయిపోనాది" అంటూ తోసిపుచ్చుతూ వలన బైటకులాగాడు. రెండు కావిళ్ళూ నిండిపోయాయి. భద్రయ్య మనసేం బాగా లేదు అంతా చిరుగ్గా ఉంది. గబగబా ఇంటికొచ్చేశాడు

'ఏటే? ఇయ్యాలింత తొందరగా లగెత్తుకొచ్చావేంటి? ఇయ్యాల గుండా సేపలల్లె దేటి?

"ఆ ఊకో వాగమాకు వద్దే. ముందా బొంతెయ్యి బేతొంగోవలి బేగి" అన్నాడు తలపాగాతేసి దులుపుతూ. భర్త విసుగుదలను చూసిమారు మాట్లాడకుండా మూల బొంత తీసి దులిపి పరిచింది అప్పలమ్మ.

పుగాకు చుట్టలు చుడతూ పిల్లకు పాలిస్తూ గుడిసె ముందు కూర్చుంది అప్పలమ్మ.

"ఏనై నాదేటే" అంటూ వచ్చింది ప్రక్క గుడిసె నాగమ్మ అక్కడికి.

"ఆ. ఆ. దాకూకో"

"ఓ! ఊ! ఏటోలమ్మి ఇయ్యాల ని మొగుడు సేపల్తొటూ డాకెల్లి నేదేటి?" అంది కూర్చుంటూ.

"పొద్దున్నే ఎల్లొచ్చే సాడియ్యాల బేగొచ్చాలె'' అంది చుట్టలు చుట్టడం ఆపేసి పక్కన పెడుతూ ఆ కబురూ ఈ కబురూ చెప్పుకుంటూ కూర్చున్నారిద్దరూ అంతలో అప్పలమ్మ ఆ పూట ఎంటకని కావిళ్ళోంచి రెండు పెద్ద పెద్ద చేపల్ని దాలో వేసుకుని కట్టిపి ముందు కూర్చు దికోయ్యడానికి.

"ఇయ్యాల పెద్ద పేపలొట్టుకొచ్చాడే" అంది నాగమ్మ దాలోని చేపల్ని చూస్తూ ఒకచేపనికోసేసి రెండో చేపనికోసింది అప్పలమ్మ అంతే చేపలోగా కోయ్యగానే అందులోంచి చిన్న గోలీ కాయలంత తెల్లని రాళ్ళు బైటపడ్డాయి

"ఓలమ్మో! ఏటే రాల్లు మెరిసిపోతుండే" అంటూ కిందపడ్డ రాళ్ళను చేతిలోకి తీసుకుంది నాగమ్మ

"ఏటయ్య ఇలాఇయ్యి" అంటూ తన చేతిలోకి తీసుకుంది అప్పలమ్మ ఆరాళ్ళు ఇంకా కాంతిగా మెరుస్తున్నాయి

"ఓలమ్మో! ఏటోఇయ్యి కానా మెరుత్తున్నాయి ఇదిగో ఏవయ్యో నిన్నే మాబాగా గుర్తెరుగుతున్నావే గాని బేగిలెగెహే" అంటూ అప్పలమ్మ భర్తని కుదిపికుదిపి లేపుతోంది.

"ఉ! ఏటే నిగోల" అంటూ విసుకుంటూ లేచాడు భద్రయ్య.

"ఇందో ఏటో రాల్లు తమాసాగా తనూ సాగా యెలుతున్నాయయ్యో! ఎంచక్కా ఉన్నాయి సూడు" అంటూ భద్రయ్య చేతికివ్వబోయింది అప్పలమ్మ

"ఉ! ఎదవరాల్లు పారెయ్యి"

"ఏటీ పారెయ్యమంటావ్ సూటు ఎలా మెరుస్తున్నాయో దిగదా భర

ముఖందగ్గర పెట్టి చూపించింది అప్పలమ్మ రాళ్ళను చూడగానే నిద్రమత్తు కాస్తా వదిలింది భద్రయ్యకు అవిచేతిలోకి తీసుకుని పరిశీలనగా చూశాడు.

''ఇయ్యి వజ్రపు రాల్లు లాగుండాయే'' అన్నాడు సందేహంగా.

''ఓలమ్మో నిజంగా వజ్రాలే! ఓరి భగవంతుడా ఈ నాటికి మన కట్టాలు గట్టెక్కాలియ్'' అంటూ సంతోషం పట్టలేకపోయింది అప్పలమ్మ, ఎప్పుడు వెళ్ళిపోయింది అక్కన్నుంచి నాగమ్మ ఇరుగు పొరుగు వారినందరినీ పిలుచుకొచ్చింది. అంగరూ భద్రయ్య గుడిసె ముందు మూగారు. వజ్రాల్నిచూసి బుగ్గలు నొక్కుకుంటూ అందరూ భద్రయ్య అదృష్టాన్ని తలోమాటా పొగిడారు కొంతమంది కుళ్ళుకునిచచ్చారు. కొంత మంది పౌరుషం ఈర్ష్యని దాచుకోలేక బైటకు వెళ్ళగక్కుతూ అవి వజ్రాలు కానేకావన్నారు. భద్రయ్య మాత్రం లోలోన తన అదృష్టానికి మురిసిపోయాడు.

X X X

అందరగా మాటుమణిగారు ఆవాడ అంతానిచావ్వ స్తలో ఉంది. ఎటు చూసినా అంతా నిశబ్దం రాజ్యమేలుతోంది. కృష్ణానది మత్తుగా జోగుతూ ప్రవహిస్తోంది. చింతచెట్లు తాటిచెట్లు, తుమ్మచెట్లు ఇంకా పెద్ద పెద్దవృక్షాలు అకారు చీకట్లో తలవిరబోసుకుని భయంకరంగా ఉన్నాయి.

కీచురాళ్ల అరుపులూ గబ్బిలాల మోత గుడ్లగూబల రణగొణ ధ్వనులు భయంగా చితుకుచితుగ్గాఉంది వాతావరణం గుడిసెముందు పడవలో చెక్కల మీద భద్రయ్య కొడుకు పడుకున్నారు. గుడిసెలో బొంతపరుచుకుని అప్పలమ్మ చంటిపిల్లమీద చెయ్యివేసి దగ్గరగా పడుకునిఉంది.

అంత నిశబ్దాన్ని చీలుస్తూ చంటిపిల్ల 'గల్లో' మంటూ గుక్కతిప్పకుండా గీపెట్టింది. అప్పలమ్మ తుళ్ళిపడి లేచింది గాభరాగా దీపంవత్తి పెద్దదిచేసి బొంత మీద పొర్లి పొర్లి ఏడుస్తున్న చంటిదాన్నెత్తుకుని పాలివ్వబోయింది కాని చంటిది చేతులమీద నిలవలేదు. ఏడుపింకా ఎక్కువయింది.

''ఏమెచంటిదలా ఏడుత్తాండాది'' అంటూ భద్రయ్య గుడిసెలోకొచ్చాడు.

''ఏటోనయ్యో ఉన్నట్లుండి ఏడుపు మొదలెట్టినాది'' అంది అప్పలమ్మ ఆశ్చర్యంగా పిల్లను సముదాయిస్తూ అంతలో కాలికేదో మెత్తగా పాకినట్లైంది. గభాల్న కాలివతలకు తీసుకుపటోనని దీపం ముందుకు జరిపి చూసింది అప్పలమ్మ.

ఎర్రగా కొండిఎత్తుకుని అరిచెయ్యంత మందానఉందితేలు. అప్పలమ్మ గభాల్న పైకిలేస్తూ ''ఓలమ్మో ఇంకేటి బుడ్డిని తేలుకుట్టేసినాది'' అంటూ గాబరాగా అరిచింది.

''ఏదే తేలు! ఏక్కడుంది'' అంటూ మూలనున్న పాతచెప్పుపట్టుకొచ్చాడు భద్రయ్య చంపడానికి భద్రయ్య ఎంతగానో వెదికాడు కాని తేలుకనబళ్లేదు.

చంటిదాని ఏడుపింకా పెద్దదయింది అప్పలమ్మకూ భద్రయ్యకేం తోచట్లేదు అంతలో నాగమ్మ ఎంకయ్య వచ్చారక్కడికి—

''ఏటిమావా బుల్లిదల్లా ఏడుత్తారేటి?''

''తేలుకుట్టినాది మామ'' అన్నాడు భద్రయ్య''

''ఓలమ్మో! తేలు!! ఎంతసేపయినాది'' అంటూ అప్పలమ్మ చేతిలోని పిల్లను ఎత్తుకుంది నాగమ్మ.

వెంకయ్య ఏవో ఆకుపసరుపిండాడు కాని ఆపిల్ల ఏడుపు మానలేదు. సరిగ్గా ఆ చంటిదాని తొడపైకుట్టింది. తొడంతా ఎర్రగా కందిపోయుంది. ఆ కసి కందు బాధతో మెకలు తిరిగిపోతోంది. ఎవరిచేతుల్లోనూనిలవటంలేదు.

''మామ ఊర్లో డాక్టర్ దగ్గరకు తీసుకపోరాదా''అన్నాడు వెంకయ్య భద్రయ్య కేంచెయ్యాలో తోచలేదు.

''దామావాపోదాం'' పిల్లనెత్తుకుని బయటకు దారితీశాడు. చంటిదిభద్రయ్య బుజంమీద మెలితిరిగిపోతోంది బాధతో.

X X X

గేటుముందు ఘూర్ఖా కూర్చుని కునికి పాట్లుపడుతున్నాడు వీళ్ళనిచూసి ఆల్సేషన్ కుక్క ''బోయ్'' మంటూ అరవటం మొదలెట్టింది, ఘూర్ఖా కళ్ళె శబ్దంచేస్తూ

''కోన్ హై?'' అన్నాడు.

''డాక్టరుగారున్నారా?'' అంటూ అడిగాడు వెంకయ్య

''డాక్టర్ నై కోన్ నై జావ్ జావ్''

''బాబ్బాబు కాస్త అయ్యగార్ని పిలుబాబూ చంటిది తేలుకుట్టి అల్లాడిపోతున్నాది'' అంటూ బతిమూలాడు భద్రయ్య

''అరే జావ్ జీ. డాక్టర్ సాబ్ సోజారై జావ్'' అంటూ విసుక్కున్నాడు ఘూర్ఖా.

(సశేషం)

ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్కలనం, మూత్రంలోను, నిద్రలోను వీర్యంపోవుటఆపి మంచి ఆనందం కలిగించుటకు మకరధ్వజం కలిసినమాత్రలు — పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులకు రూ. 12లు

పైకం పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు.

అజంపూరా మార్కెట్ వద్ద.

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్.-36

# "యముళ్లొస్తున్నారు"

## —చిలువూరి ఝాన్సీ లక్ష్మి

[గత సంచిక తరువాయి]

"బాబు నీ కాల్లు మొక్కుతాను బాబు చంటిదాని పానాలు రచ్చించు బాబు. కొత్తబాబుగార్ని పిలుబాబయ్యా" అంటూ ఘూర్ఖా కాళ్ళుపట్టుకో బోయాడు భద్రయ్య కాని ఘూర్ఖా వీరిరోదన వినిపించుకునేలా లేడు. వెంకయ్య గోచిలో ఉంచుకున్న అర్ధరూపాయి బిళ్ళ తీసి "ఇప్పుడుపిలు డాక్టరు గార్ని" అన్నాడు చేతిలోపడేస్తూ.

"ఏటిమావా! అర్ధరూపాయి కాసిచ్చేశావు!" అన్నాడు బాధగాభద్రయ్య.

"అదంతే మావా! పానాలు నిలుపుకోవాలంటే ఇంతకన్నా ఉపాయం నేదింక. ఇదుంటేనే మాటనెల్లేది." అన్నాడువెంకయ్య

అంతలో ఘూర్ఖావచ్చి వీళ్ళని తీసుకెల్లాడు లోనికి మోకాళ్లదాకా అర్ధ వంచికట్టుకుని, బొజ్జకనబడేలా బిగుతైన బనీనువేసుకుని ఎల్లికిలా పడక్కుర్చీలో పడుకున్నాడు డాక్టర్ మాట్లాడినా నవ్వినా ఎగిరెగిరిపడే పెద్ద బొజ్జ, నేరిసిపోయిన బట్టతల వికృతంగా ఉందావిగ్రహం భద్రయ్య దణ్ణం పెట్టాడు డాక్టర్ కి.

"బాబుగారూ ఇందాకున్నుంచీ తేలుబాధతో అల్లాడిపోతన్నాది దొరా బుల్లిది" డాక్టర్ జోసెఫ్ భద్రయ్య బుజంమేద ఉన్నపిల్లను బల్లపై పడుకో బెట్టి.

"ఏక్కడ కరచింది తేలు"

"ఏదోదొర ఇటు ఈ తొడమీద కుట్టింది మాయదారితేలునితగలెయ్యా" అంటూ చూపాడు భద్రయ్య తేలు కుట్టినచోట ఏదోమందు రాసి సిరంజిలోకి మందెకుస్తూ "ఎక్కడుంటారు మీరు?" అడిగాడు డాక్టర్ జోసెఫ్

"కృష్టానదొడ్డు నుంటాం బాబూ పేపలడుతూ"

"డబ్బు తెచ్చావా?"

"డబ్బా! పిల్లలా అల్లాడిపోతుంటే ఉన్న పలంగా లగెత్తుకొచ్చాము బాబు తెల్లారి మీ డబ్బు మీకు పువ్వుల్లోపెట్టి తెత్తామండయ్యా!"

"అదంతా కుదరదు నీ ముక్కుమొగం నేనెరుగను మొన్నొకసారిలాగే ఎవరో పోనీలే బీదవాడ్ని మళ్ళాఇస్తానంటే ఇలాగే మందిచ్చా మరి ఇంతవరకూపత్తాలేదు ఇదేం ధర్మసత్రం కాదు. ఇలా ఎన్నిసాట్లు మోసపోను? ముందు డబ్బుపట్టుకూ" అంటూ కుర్చీలో కూర్చున్నాడు జోసెఫ్.

"బాబ్బాబు నీకాళ్ళట్టుకుంటాను దొరా నాబుల్లిని రచ్చించండిదొరా! సూడు బాబు శోషవచ్చిపడి నోటెమ్మంటెలా నురుగులు కక్కుతు డాదో ఆ చటి మొకమన్నా సూసి కనికరించండయ్యా ఇంతరాత్రికాడ ఏఆస్పత్రికెల్లనుబాబూ పానాలు దక్కించండయ్యా దొరా... ........." అంటూ రోధించాడు భద్రయ్య.

"ఏంటండయ్యగారూ! ఒరో అట్టా సేశారని మేమూ అట్టానేసేత్తామా ఏటి? మీరుసం మాకెందుకూ దొరా చంటిది అల్లాడుతుంటే మీరలా అంటానికి నోరెట్టాగొచ్చింది. మేమేం పారిపోము. కావలుత్తే మా పేర్లు రాసుకోండి. ఇయ్యాలతే మాకూ రెండొ బ్రాలు దొరికినాయి. రేపయ్యాల్మిళ్ళ మీ డబ్బులు మీకిచ్చేత్తాము" అన్నాడు వెంకయ్య.

వజ్రాలనగానే మనిషి మెత్తపడ్డటుంది ఆశవలిగింది డాక్టర్ జోసెఫ్ కి అంతలో లోపల్నుండి కర్టెన్లు తొలగించుకుని ఆవలించుకుంటూ "ఏంటి జోసెఫ్ ఈ రాత్రప్పుడు ఈ గొడవ?" అంటూ వచ్చాడు అక్కడికి కరణ్ అంతే భద్రయ్యని చూడగానే లోపల కెళ్ళిపోయాడు

భద్రయ్య కరణ్ వెళ్ళినవైపే ఆశ్చర్యగా చూస్తూ

"మావా! ఇప్పుడు లోనికెల్లాడే ఆయబ్బి మన రామయ్య పోలికనేమూ. అచ్చంగా అట్టాగే ఔదూ" అన్నాడు.

"ఏటో నేనంతగా గమని చలేదు. అయినా నీకేటలే భావస్తం ఎక్కువలెందూ మనిషిని పోలినమడిసి ఉండదా ఏటి?"

'కాదుమావా! ఆ బుల్లోన్ని సూడగానే నా కొడుకే కల్లల్లో మెదిలాడు. మనోడేనేమో అనిపిత్తున్నాది" అంతలోనే నిట్టూర్చి ఈ బుల్లిదాని సంగతేటంటావ్ మావా? అన్నాడు నీళ్ళు కారిపోతూ.

ఏంఅలా నిలబడ్డారింకా వెళ్ళండిక గది మూడు డాక్టర్ జోసెఫ్.

బాబూ మీ రేంతయినా అరసండి. పానాలు దక్కించుకోవాలి. అప్పుడు

[తరువాయి 16 వ పుట]

# యముళ్ళొస్తున్నారు!

[ 8వ పుట నుండి ]

ఈడనుండి కదలాలి. అన్యాయం సెయ్యకండి దొరా అంటూ కాళ్ళు పట్టుకున్నాడు భద్రయ్య.

ఎంత ధర్మాత్ములందయ్యగారూ! ఇదేమి గుగిటయితే ఇట్టి సూత్తూ ఊకునే వారా? సెప్పండయ్యా కొత్త కనికరించండి మడిసిమెధింసూత్తే తెలవదా ఆదెట్టాంటోడో అన్నా వెంకయ్య కోసానోన్ని వుకుంటూ.

"లాభంలేదు ఇక విసిగించక వెళ్ళండి"

గదిలోఉండి అంతా వింటూనే ఉన్నాడు శరణ్. భద్రయ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి డాక్టర్ ని నమిలిమింగేసేంత కోపంవస్తోంది. ఇటు బిడ్డముఖం చూస్తే దుఃఖం ఆగటంలేదు.

"లేయ్ ఇన్‌కూ బాహర్ నికాల్ దేవ్" అంటూ ఘూర్ఖాని ఆజ్ఞాపించాడు డాక్టర్ జోసెఫ్. ఘూర్ఖా వాళ్ళిద్దర్నీ బయటకు గెంటబోయాడు. చంటిపిల్ల సోఫాలో చచ్చినశవంలా పడి ఉంది. భద్రయ్య గభాల్న ఆ పిల్లను బుజం మీద వేళ్ళాడవేసుకున్నాడు. ఎంకయ్య అవస్థ భద్రయ్య వేదన చెప్పనక్కర్లేదు.

గదిలో శరణ్ గుడె తరక్కుపోతోంది. ఎప్పుడో తండ్రి పోట్లాడి పదేళ్ళ క్రితం పారిపోయివచ్చాడు. తండ్రినలా బంగపరుస్తుంటే, చెల్లెలు ప్రాణాపాయంలోఉంది ఇప్పుడో ఇంకాసేపో అన్నట్లు ది. ఇక ఆగలేకపోయాడు శరణ్ ఉదుటునగదిలోకొచ్చి పశువుల్ని తరుముతున్నట్టు తరుముతున్న ఘూర్ఖా షర్ట్ పట్టుకున్నాడు శరణ్.

"హేయ్! హేయ్! క్యా భాయ్ ఛోడో ఛోడో" అంటూ బిత్తరబోయి అరిచాడు.

'మనిషివేనా నీవు ఛీ' అంటూ ముందుకు తోశాడు ఘూర్ఖాని.

క్యా దిమాక్ గిరాబైనాదా ఏం? అంటు గుడ్లురిమూడు ఘూర్ఖా

'నోర్మూయ్ చేసింది వెధవపనైనావ మర్దింగుకుంటున్నావ్ పైగా గట్టిగా అరిచాడు శరణ్.

ఏంటిశరణ్ ఏమిటలా ప్రవర్తిస్తున్నావ్ అడిగాడు ఆశ్చర్యంగా డాక్టర్ జోసెఫ్

చాల్లే ఇంతచదివావు. జోసెఫ్ నీదేనా ఇంతమూర్ఖంగా ప్రవర్తించేది? ఇదే నీవాళ్ళయితే ఇలా పశువులకన్నా హీనంగా గెంటేయిస్తావా? ఇంతరాత్రప్పుడు వారెటనివెళ్తారు ఆ పసికందలా ప్రాణాపాయంలో ఉంటే ఏదో ధర్మాత్ముడువని నీదరగ్గర కొచ్చినవారిని ఇలా ప్రవర్తిస్తావా నీవు నీవే ఇలాచెయ్యటం సమంజసంకాదు జోసెఫ్.

నీక్కావల్సింది డబ్బేగా నేనిస్తాను. ముందాపిల్లకు ఇంజెక్షన్ చెయ్యి......

శరణ్!! ఏంటోయ్ నీకేమన్నా మతిపోయిందా.

ఔను నాకు మతిపోయింది నిజంగానే ముందు ఇంజక్షన్ చెస్తావా నన్నుచెయ్యమంటావా?

చేస్తాను శరణ్ కాని.........

కానీ. ఊ...... డబ్బుకేం భయం లేదు.

శరణ్! నీవిలా దౌర్జన్యంచెయ్యటం బాగాలేదు. అసలువారెవరు నీకు? వారిపై నీకెందుకంత సానుభూతి? అందరికి ఇలాఅలుసిస్తే నెత్తికెక్కుతారు.

అని నువ్వనుకుంటున్నావ్ మనకు డబ్బుంది కాబట్టి మనకు బాధలు, కష్టాలూ, ఏమీతెలియవు జోసెఫ్ ఆ తండ్రి పడేవేదనే నీకుంటెఉంటే ఈ సమయంలో తెలిసేది జోసెఫ్! అన్యాయాలు చెయ్యటానికి హద్దూపద్దూ ఉంటుంది.

జోసెఫ్ ఆపాడు డబ్బుకోసం అన్యాయంగా ఒకప్రాణిని బలిచేస్తావా? కానీ ఆలస్యంవద్దు జోసెఫ్! చెయ్యి...... కానీ జోసెఫ్ ఏమే మాట్లాడలేదు.

ఛీ ఎంతదుర్మార్గుడు కఠిన హృదయుడు బిడ్డలు పాపలున్నారో లేదో ఎదవకి. ఇలాంటోగు బాగుపడలేరులే వున్నం ఊకేపోదు. మావా! మనగురించి ఊకేపోట్లాడుతుండాలిద్దరూ ఎందుక్కానీ ఒకవజ్రం ఇట్టాఇయ్యి. ఈరోజుకు వజ్రం ఈరి తాను చి రేపు డబ్బు లిచ్చి పట్టుకెళ్ళాం అన్నాడు నెమ్మదిగాభద్రయ్యకు వినబడేలా ఎంకయ్య.

ఏటో మావా నాకంతా అగోచరంగాఉంది. అంటూ గోచిలోంచి ఒక వజ్రం తీసిచ్చాడు.

ఇదో బాబయ్యా ఈ వజ్రపెట్టుకొని బుల్లిదాన్ని కాత్తసూడు ధర్మాత్ములు బాబయ్యా వజ్రాన్ని చూడగానే గబాల్నచేతిలోకి తీసుకుని పరిశీలనగా చూచాడు జోసెఫ్ అంతలో శరణ్ ఆపిల్లకు ఇంజక్షన్ చేశేశాడు.

ఇచ్చేశాయ్ జోసెఫ్ ఆ వజ్రాన్ని వాళ్ళకి

ఇందులో తప్పేముంది శరణ్! రేపువాళ్ళు డబ్బివ్వగానే ఇదిచ్చేద్దాము నీన్నేం నేను కొరుక్కు తినన్లే.

ఎంతబిల్లుఅన్నాడు సూటిగాచూస్తూ శరణ్

ఐదు రూపాయలు.

ఓరినాయనా! ఏటీ ఒక్కసూది పొడవగానే ఐదునోట్లే అన్నాడు భద్రయ్య.

ఇదిగో జోసెఫ్ నీబిల్లు అది వాళ్ళకిచ్చేయ్.

ఏంటిశరణ్ నీవు నాకివ్వటమేటి? నేనివ్వట్లేదు వారితరుపునిస్తున్నాదు.

ఏం బెదిరిస్తున్నావా శరణ్!!

[తరువాయి 19 వ పుట]

# యమునొస్తున్నారు

[ 16వ పుట నుండి ]

హా! బెదిరించేందుకు నేనెంతటివాణ్ని మీరంతే పెద్దలు

ఏరేయ్ శరణ్ నీవేశ్రా అలా అంటుంది ప్రాణంతో ప్రాణ గామెలిగామే నుంచ ఇంత మిత్ర ద్రోహ పంచల పెడ్తావా బంగారీలారా అంటూ గదిలో కెళ్ళి బోయాడు

వద్దు జోసెఫ్ నీ వెందుకు పిలుస్తున్నావో నాకు తెలుసు ఆనాడు మనం మిత్రులం ఈనాడు మన భావాలకు శత్రువులం నీకు లొంగిపోతాననుకన్నావేమో! కాని జోసెఫ్ అవ్రజంమాత్రం నీకు దక్కదు

శరణ్!! గట్టిగా అరిచాడు జోసెఫ్

ఏటలా అరుస్తావు మరేం భయం లేదులే మర్యాదగా అవ్రజాన్ని ఇచ్చేయ్ అంటూ శరణ్ వ్రజాన్ని లాగేసుకున్నాడు

నేను.........నేను! తలచుకుంటే ఈ క్షణానే నిన్నేం చేస్తానో తెలుసా?

ఆ తెలుసులే ఆబెట్ట (పులి) రుడిసేరంకాదులే కోతి అసెూ కొకైనా దిగివస్తుంది మీ ఓగ్గదరు మహానుభావులు మీరు తలచుకుంటే ఏమయినా చెయ్యగలరు ఆ దేశముందు మేకపిల్ల ఎంత?

భద్రయ్య భుజంమ్మీద తెరివిలేకుండా పడిఉన్న పిల్ల ఉన్నట్టుండి విషం కక్కుకుంది కాళ్ళూచేతులూ చల్లబడ్డాయి ముఖమంతా నల్లగా ఆ కక్కిన విషంలా ఉంది అప్పుడే రాత్రి పన్నెండు అయింది భద్రయ్య గాభరాగా ఆచంటి దాన్ని బల్లపై పడుకోబెట్టాడు "ఓరి నాయనా ఏటిది?" అంటూ కంటితడి పెట్టాడు. శరణ్ నాడి చూచాడు. అంతే శరణ్‌కి గుండె ఆగినంతపనైంది కళ్ళవెంట జలజలా నీళ్ళు రాలాయి. ఒక్కసారి "చెల్లీ!" అంటూ చేతుల్లో ముఖందాచుకున్నాడు

అందరూ ఆశ్చర్యచకితులై అలాగే నిలబడ్డారు అయ్య కళ్ళవెంట నీళ్ళు కారుతున్నాయి భద్రయ్యకి నవ్వాలో ఏడవాలో కూడా తెలియట్లేదు నిలువుగుడ్లేసుకుని క్రింద కూలబడ్డాడు

"మిస్టర్ శరణ్ ఏమిటి నీవన్నది ఈ పిల్ల నీ చెల్లెలా! ఓగాడ్ - నేన్నమ్మను" శరణ్ తిరుగుగా జోసెఫ్ వైపు చూస్తూ

"నీ నమ్మకాలు నాకెందుకు! ఇప్పుడు నీకు మనశ్శాంతిగా ఉందా డబ్బు! డబు! నీ డబ్బుకు ఒక ప్రాణం బలైపోయింది. హు! న్యాయం సత్యం- త్యాగం, ధర్మం...... ఏమిటవి? ఎక్కడున్నాయి ఈ ప్రపంచంలో అన్నీవృథా- పేదల బ్రతుకులె వృథ! లేదు ఈ లోకంలో పేదలకు స్థానమే లేదు అంతా వృథా! నీ మందుకూడ వృథాఅయిపోయింది జోసెఫ్

హు! అది మందుకాదు విషం ఆ తేలు విషానికి నీవిషం ఇంకా తోడైంది మీలాంటి చీడపురుగులకు మందులేదు ఇక ఒకటే మందు నిర్మూలం చెయ్యటమే... ......" పిడికిళ్ళు బిగించాడు శరణ్

"పెద్దు బాబును లోంగర పడమాకు మా ఉసురు తగలకపోదు ఇలాంటే ఎందరికు నిజంగా పాపం బయట పడినాది వీళ్ళగలదన్నే యముళొస్తున్నారే" అంటూ శరణ్‌ని ప్రక్కకు లాక్కొచ్చాడు శరణ్ ఆ చీకట్లో చెల్లెలు శవాన్ని భుజానేసుకుని గంభీరంగా బయటకొచ్చాడు భద్రయ్య ఎంకయ్య శరణ్‌ని అనుసరించారు.

ఆచిక్కని చీకట్లో కీచురాళ్ళు దీనంగా అరుస్తున్నాయి. చీకటిదెయ్యాల్లా జడలిరబోసుకుని ఉన్న మహావృక్షాలు సానుభూతిగా బాధగా కదులుతున్నాయి, కృపానది జాలిగా ఊగడిస్తున్నట్లు ప్రశాంతంగా చిన్నచిన్న అలలతో పారుతోంది ★

# ఉషో రేఖలు

—శ్రీ తాళ్ళపల్లి మురళీధరగౌడు

తూర్పున అరుణ
కిరణాలను ఒలుపిస్తూ
ఉదయిస్తున్నాడు సూర్యుడు
ఉర్వీతలాన్ని జాగృతంచేస్తూ.

చీకటి దుప్పటిని
చివరిసారిగా లాగివేసి-
చిద్విలాసంతో నవ్వుతున్నాడు
చిమ్మచీకటిని చీలుస్తూ.

గాఢసుషుప్తిలో
గుర్తు తెలియక మునిగిపోయిన-
విశ్వాన్ని స్పృశిస్తున్నాడు
విధిని జాగ్రత్తగా నిర్వహిస్తూ

నిన్న కలలుగన్న రేపటని
నిజంగానే అందిస్తూ
అమృతాన్ని పంచుతున్నాడు
అందరినీ పిలుస్తూ

వెలుగురేకల్ని చూసి
వెలవెలబోయే మొగాలుకొన్ని-
భరించలేనివి కొన్ని
బరువుపంచుకునేవి మరికొన్ని

ఇది విచిత్ర ప్రపంచం
వింతవింతల్ని సంతరించుకున్న
విహారనందనవని-
విధిగీసిన చిత్రపటం

అందరికీ తెల్లవారింది
ఔను- తెల్లగా జుల్వారింది-
అందరిపైనా జల్లిన
అమృతరేఖల నందుకున్నాను.

ఈ ప్రభాతరేఖలకోసమే
ఇన్నినాళ్ళూ వేచింది నేను-
ఈ వెల్తురుల కోసమే
ఇన్ని తోటల్లా కాచింది.